31వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శనివారం 28 మార్చి 2026 పేజీలు : 8

# సకాలంలో పాత బకాయి పన్నులు చెల్లించాలి

## జగిత్యాల కలెక్టర్ బి. సత్యప్రసాద్



**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 27** : సకాలంలో పాత బకాయి పన్నులు చెల్లించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో మున్సిపల్ పెండింగ్ బిల్లులు ఆస్తి పన్ను వసూళ్లపై జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మపురి పట్టణంలో ఆస్తి పన్ను వసూళ్ల పురోగతిని సమగ్రంగా పరిశీలించి, వసూళ్లను ఈనెల మార్చి 31వ తేదీ లోపు మరింత వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పాత పన్ను బకాయిలు ఉన్న యజమానులకు వెంటనే నోటీసులు జారీ చేసి, మార్చి 31లోపు వసూలు చేయాలని ఆదేశించారు. పన్నులు చెల్లించని వారికి నోటీసులు ఇవ్వాలని అయినా పన్నులు చెల్లించనట్లయితే నల్ల కనెక్షన్ తొలగించాలని -2లో




# గణపతి @100 గంటలు

-కగార్ గడువు ముంచుకొస్తుంది
-షాక్‌లో హోమ్ మంత్రి అమిత్‌షా
-మావోయిస్టుల కలవరం

**కట్టా నరేంద్రాచారి,సీనియర్ జర్నలిస్టు**

కేంద్ర ప్రభుత్వం ఎంతో సవాల్గా తీసుకొని మావోయిస్టుల ఏరివేత,నక్సల్స్ కాల్చివేతల కోసం తలపెట్టిన ఆపరేషన్ కగార్ సంపూర్ణంగా విజయవంతం కాలేకపోయింది.ఆ పార్టీకి చాలా కాలం చీఫ్ గా వ్యవహరించిన నంబల్ల కేశవరావు ఎన్కౌంటర్లో మరణించారు కానీ,అంతకముందు సుదీర్ఘ కాలం పాటు మావోయిస్టు పార్టీకి నాయకత్వం వహించిన గణపతి ఆచూకీ మాత్రం కనిపెట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని చెప్పాలి.2026 మార్చి 31 నాటికి మావోయిస్టులను అంతం చేస్తామని అమిత్,షా బీజేపీ సర్కార్ పెద్దలు కొన్ని వందలసార్లు ప్రకటించింది విదితమే.ఆ మేరకు ఎన్కౌంటర్లతో చాలా దూరం చేరుకుంది .మహారాష్ట్ర సరిహద్దుల్లో చత్తీస్గడ్ లాంటి రాష్ట్రాలను జల్లెడ పట్టి మావోయిస్టుల ఖతం కార్యక్రమాన్ని ఏమాత్రం ఆలోచించకుండా పూర్తి చేసింది . మావోయిస్టుల కోసం ఎన్ని ఆటంకాలు ఎదురైనా వ్యతిరేకత వ్యక్తం అయినప్పటికీ ఎన్కౌంటర్లు ఆపకుండా బిజెపి సర్కార్ కాల్చివేతలను ముమ్మరి చేసిన సమయంలో ఇటు పెద్ద ఎత్తున ముఖ్యులు చనిపోగా ,పలువురు అనారోగ్యంతో వివిధ కారణాలతో లొంగిపోయారు.అయితే,మావోయిస్టు పార్టీ కి నాయకత్వం వహించిన గణపతిని మాత్రం పోలీసులు పట్టుకోలేకపోయారు.గణపతి జాడ కోసం వివిధ రాష్ట్రాల్లో గాలిస్తున్న పోలీసులు చివరికి నేపాల్ లో ఉన్నట్టు సూచన పాయంగా కనిపెట్టినప్పటికీ అతన్ని ఇండియాకు రప్పించలేకపోయారు.గణపతి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న పోలీసులు అతన్ని లొంగుబాటు కోసం లేదా అరెస్టు కోసం పోలీసులు అనేక విధాలుగా ప్రయత్నిస్తూనే ఉన్నారు .ఈ లోగా అమిత్ షా విధించుకున్న పుణ్యకాలం మరో వంద గంటలకి పరిమితమైంది .మావోయిస్టు లు గత 45 ఏళ్లుగా దేశంలో ఎక్కడా లేనంత వేగంగా విస్తరిస్తు సవాల్ గా మారారు.అమీషా విధించిన గడువు సంవత్సరాలు నెలలు వారాలు గడిచిపోయాయి .ఇక గంటలే మిగిలాయి .ఇప్పటికైతే ఆపరేషన్ కగార్ సక్సెస్ అయినట్టే చెప్పుకోవాలి .ఎందుకంటే ఆ పార్టీలో ఉన్న ముఖ్య నేతలను సగానికి మందికి పైగా ఎన్కౌంటర్లలో కేంద్ర బలగాలు మాటుపెట్టాయి.10 మంది ముఖ్య నేతలు మరో వందమంది రాష్ట్రస్థాయి నాయకులు మొత్తం మీద 2700 మంది వివిధ రాష్ట్రాల్లో మావోయిస్టులు లొంగిపోయినట్టు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి .ఇక మిగిలిన కీలక నేత గణపతి మాత్రం ఆ పార్టీకి చాలా కాలంగా చీఫ్గా ఉన్న ఆయన జాడను కనిపెట్టడానికి వివిధ రాష్ట్రాల పోలీస్ యంత్రాంగం విఫలమైందని 2లో

### భక్తజనకోటిని..

# మంత్రముగ్ధుల్ని చేసిన శ్రీ రామ కళ్యాణం





-హాజరైన మంత్రి పొన్నం, ఎమ్మెల్యే కౌశిక్, కాంగ్రెస్ నేత ప్రణవ్, కలెక్టర్ చిత్రా మిశ్రా, సిపి గౌస్ ఆలం

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మార్చి 27 :** అపర భద్రాద్రిగా పేరు గాంచిన హుజురాబాద్ నియోజకవర్గం లోని ఇల్లంతకుంట మండల కేంద్రం లోని ప్రసిద్ధ, చారిత్రాత్మక శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో శ్రీరామన వమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం శు క్రవారం భక్తులతో కన్నుల పండుగగా జరిగింది. కళ్యాణ మహోత్సవాన్ని వీక్షిం చేందుకు వేలాదిమంది భక్తులు హాజర య్యారు. చీమల దండలా భక్తులు అన్ని మార్గాల నుండి ఇల్లంతకుంట మార్గం పట్టారు. జైశ్రీరామ్ నినాదాలతో కళ్యాణ ప్రాంగణం మార్మోగిపోయింది. ప్రముఖు ల రాకతో కళ్యాణ మహోత్సవం వద్ద రాజకీయ సందడి కనిపించింది. రాష్ట రవాణా బీసీ సంక్షేమ -2లో

### ప్రజా సమస్యల పరిష్కారమే

# నా మొదటి ప్రాధాన్యత





-11 కె.వి విద్యుత్ గల తొలగింపునకు భూమి పూజ
-ప్రతినిత్యం అందుబాటులో ఉంటా
-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 27:** ధర్మపురి నియోజకవర్గంలోని ప్రజల సమస్యలే పరిష్కారం నా మొదటి ప్రాధా న్యతగా ముందుకెళ్తానని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శు క్రవారం ధర్మపురి పట్టణంలో నుండి వెళుతున్న 11 కెవి విద్యుత్ తీగల తొలగింపు పనులకు ఆ యన కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మపురి పట్టణంలోని 110 కుటుంబాలు దశాబ్దాలుగా ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. వారి కల నెరవేర్చినందుకు చాలా సంతోషంగా ఉందని నియోజకవర్గంలోని ప్రతి ఒక్క సమస్యను పరిష్కరించడంలో తాను ముందు ఉంటానని తెలిపారు. గత ప్రభుత్వాలు చేయలేని ఎన్నో పనులను తాను పూర్తి చేశానని -2లో

# సకాలంలో పాత బకాయి పన్నులు చెల్లించాలి

**మొదటి పేజీ తరువాయి...**స్పష్టం చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 199 రోజుల కార్యాచరణ ప్రణాళికలో జిల్లాలోని అన్ని మున్సిపల్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ మౌళిక సదుపాయాలు, పన్నుల వసూళ్ల పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణలో మున్సిపల్ ఆస్తి పన్నులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అందువల్ల పట్టణ ప్రజలు తమ ఆస్తి పన్నులను సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ధర్మపురి డిప్యూటీ తహసిల్దార్ తిరుపతి, మున్సిపల్ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భక్తజనకోటిని..

**మొదటి పేజీ తరువాయి...**మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కాం గ్రెస్ నేత వొడితల ప్రణవ్, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీసు కమిషనర్ గౌస్ ఆలం తదితరులు స్వామివారికి ముత్యాల తలంబ్రాలు పట్టు వస్త్రాలు సమర్పిం చారు. వీరికి ఆలయ పండితులు అధికారులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేదం పండితుల మంత్రోచ్చారణల మధ్య కళ్యాణం అందరిని కట్టిపడేసింది. కళ్యాణ వేదికను పూలమాలలతో సుందరంగా అలంకరించారు. కళ్యాణ ఘట్టాలను కళ్యాణ ప్రాధాన్యతను రాముని విశిష్టతను వేద పండితులు వివరించిన తీరు ఆకట్టుకుంది. కళ్యాణ మహోత్సవం సందర్భంగా మిల్లర్లు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. వివిధ పార్టీల నాయకులు ప్రజా ప్రతినిధులు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేసింది. మండుటెండను సైతం లెక్కచేయకుండా పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. ఇసుక వేస్తే రాలనంత జనం ఇల్లంతకుంటలో కళ్యాణం సందర్భంగా కనిపించింది. పోలీస్ యంత్రాంగం పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేసింది. ఎన్ఎస్ఎస్ ఎన్సిసి వాలంటీర్లు భక్తులకు సేవలు అందించారు. జాతర సందర్భంగా ప్రత్యేక వైద్య శిబిరాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. ఫైర్ సిబ్బంది విధులు నిర్వహించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే...

**మొదటి పేజీ తరువాయి...**మూతపడ్డ ధర్మపురి నైట్ కాలేజీని తెరిపించి ప్రజలకు విద్యార్థులకు సహకారం కల్పించామని అదేవిధంగా ప్రజల దశాబ్దలకల అయిన డిగ్రీ కళాశాల ఏర్పాటుకు పనులు ప్రారంభించామని ఆయన పేర్కొన్నారు. ప్రతినిత్యం ప్రజల సమస్యల పరిష్కారం కోసం తాను ముందు ఉంటానని ప్రజ లకు ప్రతినిత్యం అందుబాటులో ఉండి వారి ప్రతి సమస్యను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు 2009 నుండి ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారాన్ని కోసం కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. ప్రజలు ఆశీర్వదించి గెలిపించడంతో తాను నేడు ఈ మంత్రి పదవిలో ఉన్నానని అదే కృతజ్ఞత భావంతో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ప్రతినిత్యం ప్రజలకు దగ్గరగా ఉంటూ సమస్యలు పరిష్కరిస్తానని ప్రతి ఒక్కరు నేరుగా తన వద్దకు వచ్చి సమస్యలు పరిష్కరించాలని కోరారు రాబోవు పుష్కరాలను ప్రజలు ఊహించని విధంగా నిర్వహించి క్షేత్రంలో సౌకర్యాలు కల్పిస్తామన్నారు.విద్యుత్ తీగల తొలగింపు తో లబ్ధి పొందుతున్న పలువురు లక్ష్మణ్ కుమార్ ను సన్మానించారు. అనంతరం షాక్ తో మృతి చెందిన గేదెల యజమానులకు 40000 చొప్పున ఐదుగురికి చెప్పులను అందజేశారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి మార్కెట్ కమిటీ చైర్పర్సన్ చిలుముల లావణ్య లక్ష్మణ్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్, కౌన్సిలర్లు చీపురుశెట్టి రాజేష్ వాంకుడోత్ విజయబాబు, ఓజ్జల లక్ష్మణ్ నాయకులు ఆశెట్టి శ్రీనివాస్ వేరవేణి కొమురయ్య సింహరాజు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం దృష్టికి డంపింగ్ యార్డ్ సమస్య

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మార్చి 27 :** హుజురాబాద్ మండలం సిరిసపల్లి గ్రామ శివారులో ప్రభుత్వం ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్ నిర్మాణ ప్రతిపాదనను వెంటనే ప్రభుత్వం విరమించుకోవాలని కోరుతూ శుక్రవారం జేఏసీ నేతలు రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఇల్లందకుంటలో కలిశారు. శ్రీరామనవమి సందర్భంగా జరిగిన కళ్యాణ మహోత్సవంలో పాల్గొనేందుకు పొన్నం వచ్చారు. జేఏసీ నేతలు పలకల ఈశ్వర్ రెడ్డి తో పాటు పలువురు మంత్రిని కలిశారు. సమస్యను ఆయన కు వివరించారు. గత ప్రభుత్వమే ఈ ప్రతిపాదన చేసినట్టు కనిపిస్తోందని, తప్పకుండా దీన్ని రద్దు చేయించేందుకు కృషి చేస్తానని మంత్రి జేఏసీ నేతలకు హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఈ సందర్భంగా మంత్రి వెంట స్థానిక కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ కూడా ఉన్నారు.

# గణపతి ఏ100 గంటలు.!!

**మొదటి పేజీ తరువాయి...**
చెప్పాలి .గణపతిని పట్టుకోవడానికి కేంద్ర ప్రభుత్వం విధించిన మార్చి 31 గడువు ...గంటల్లో లెక్కిస్తే ఇక 100 గంటలకు మాత్రమే ఉంది .ఈ 100 గంటల్లో సీనియర్ మావో నేత గణపతి లొంగిపోవాలి లేదా ఎన్కౌంటర్లో చనిపోవాలి .ఇది కేంద్ర ప్రభుత్వం విధించుకున్న షరతును మావోయిస్టు పార్టీ అగ్రశ్రేణి నాయకుల ఖతం పార్టీ ఖతం తో పాటుగా మావోయిస్టు రహిత భారత్ గా ప్రకటించు కుంటున్న సమయంలో గణపతి చిక్కు ప్రశ్నగా మారి పోయారు.మావోయిస్టు పార్టీ సెక్రటరీ బీ ఆర్ అలియాస్ నంబాల కేశవరావు మొదలు కొని చలపతి ,సుధాకర్ ,గణేష్ ,రవి ఏవోబి సుధాకర్ ,కట్ట రామచంద్రారెడ్డి,మాంజా ,కడారి సత్యనారాయణ రెడ్డి లాంటి అనేకమంది నాయకులు ఎన్కౌంటర్లో కన్నుమూశారు.అదే సమయంలో పార్టీ మిలిటరీ ఛీఫ్ హిడ్మా టీమ్ ను ఏపీ ప్రభుత్వం చంపేసింది.50 మంది మావో లను అరెస్టు చేసింది.పోలీసులు కాల్చి చంపిన తర్వాత ఆ పార్టీకి చెందిన పోలీస్ బ్యూరో సభ్యులు మల్లోదల వేణుగోపాల్ మరియు వాసుదేవరావు తదితరులు తమ కొత్త రాజకీయ వాసనలతో బయటకు వచ్చారు.తిప్పిరి తిరుపతి అలియాస్ దేవజి ,మల్ల రాజిరెడ్డి, పుల్లూరు చంద్రన్న ప్రసాదరావు ,బండి ప్రకాష్ సహా పలువురు ముఖ్య నాయకులు ఆ పార్టీకి జలసత్వాలు నింపిన అనేకమంది అరెస్టు అయ్యారు లేదా లొంగిపోయారు.ఇది కాకుండా చత్తీస్గఢ్ లో గడిచిన 26 నెలల కాలంలో 1000 మందిని మావోయిస్టులను పోలీసులు ఎన్కౌంటర్లు పేరుతో హతమార్చారు.

**గణపతి పైన,నంబల్ల కేశవరావు పై పది కోట్లు రివార్డు.!!**

మావోయిస్టు పార్టీ పొలిట్ బ్యూరోలో ఉన్న కేంద్ర కమిటీ సభ్యులకు ఆరు కోట్లు వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలు ఇవార్డు ప్రకటించాయి .అయితే ఈ రివార్డు లెక్కల్లో మావోయిస్టు పార్టీ ఇచ్చి తంబళ్లకేశ్వరావు అంతర్జాతీయ విప్లవకారుల సమైక్యవేదిక కన్వీనర్ గణపతి లకు 10 కోట్ల చొప్పున రివార్డు ఉన్నది .చంపిన పట్టించిన ఇన్ ఫార్మర్ కు కోటి రూపాయలు చంపిన పోలీసులకు 9 కోట్లు ఇవ్వనున్నట్లు సమాచారం అందింది .ముఖ్యులు గణపతి తల పైన 10 కోట్ల రివార్డు నుండి ఆయన లొంగిపోతే అట్టి డబ్బు ఆయనకే లభిస్తుంది .వివిధ రకాల ఎన్ ఐ ఏ లాంటి సంస్థలు శాఖలు రివార్డు ఇవ్వనున్నారు .రాష్ట్రంలో ఆరుగురు మావోయిస్టులు ఇక మిగిలినట్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది .అందులో వరంగల్ జిల్లాకు చెందిన పసునూరి నరహరి అలియాస్ సాగర్ జార్ఖండ్ ,బిహార్ రాష్ట్రాల కు ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న కేంద్రకమిటి సభ్యులు సహా మరో నలుగురు అందులో ఒకరు గణపతి సహచరిని..కాగా,మరో ముగ్గురు ఇతరులు అజ్ఞాతంలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు .ఇక కేంద్ర కమిటీలో మాత్రం మొత్తం ముగ్గురు అందులో ఇద్దరు తెలుగువారు ఒకరు జార్ఖండ్ చెందిన మిశ్రి బిసర ఉన్నారు .కాగా ,ఝార్ఖండ్ ఛత్తీస్గడ్ మహారాష్ట్ర మధ్యప్రదేశ్ సరిహద్దు సహా ఒరిస్సా ప్రాంతాలకు చెందిన చాలా ఏరియాలో మావోయిస్టుల గురించి పూర్తి స్థాయిలో దెబ్బతినంగా ఝార్ఖండ్ బీహార్ల మాత్రం కారకలాపాలు కొనసాగుతున్నాయి ..మోస్ట్ వాంటెడ్ పార్టీ అగ్రనేత గణపతి మంత్రం జార్ఖండ్ చివరనా ఉన్న నేపాల్ కు వెళ్లారని అంటున్నారు .నెలలు వారాలు గడిచి ఇప్పుడు రోజుల నుండి గంటలకు చేరుకున్న కగార్ ముగింపు కార్యక్రమానికి..గణపతి కథ అడ్డంకిగా మారింది.మావోయిస్టు పార్టీ ప్రాబల్యం కలిగిన రాష్ట్రాలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ని బీర్పూర్ నుండి 50 ఏళ్ల క్రితం అడవిబాట పట్టిన లక్ష్మణుడు అలియాస్ టీచర్ లక్ష్మణరావు రావు సార్ ఏలియస్ గణపతి ఒక పెద్ద సంచలమే నో డౌట్.!

## విశ్వదీప్తి స్వరూపం: ఆచార్య కోవెల సుప్రసన్నాచార్యుల జ్ఞానప్రభా వైభవం



తెలుగు సాహిత్య ఆకాశంలో కొన్ని నక్షత్రాలు స్వయం ప్రకాశంతో వెలుగుతూ, దిక్సూచిలా దారి చూపుతుంటాయి. అటువంటి ధ్రువతారలలో అగ్రగణ్యులు, ఆధునిక సాహిత్య విమర్శకు హిమవత్ శిఖర సమానులు ఆచార్య కోవెల సుప్రసన్నాచార్యులు. సంప్రదాయం, శాస్త్రం, సాహిత్యం అనే మూడు జీవనదులు ఏకకాలంలో సంగమించిన త్రివేణి సంగమమే ఆయన జీవితం. తొంభై వసంతాలు పూర్తి చేసుకున్న ఈ మహనీయుని 'నవతి' ఉత్సవాలు ఓరుగల్లు గడ్డపై కేవలం ఒక వ్యక్తి జన్మదిన వేడుకలుగా కాక, ఒక జాతి తన సంస్కృతికి, పాండిత్యానికి అర్పించిన గౌరవప్రద నివాళిగా, ఒక సాహిత్య యజ్ఞంగా చరిత్రలో నిలిచి పోయాయి.?సుప్రసన్నాచార్యుల వ్యక్తిత్వం బహుముఖీనమైనది. ఆయన కవిత్వంలో విశ్వనాథ సత్యనారాయణ అంతటి లోతును, విమర్శలో మౌలికమైన తాత్విక దృక్పథాన్ని కలిగి ఉండటం అరుదైన విషయం. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ వెలుదండ నిత్యానందరావు ఆయనను "విశ్వదీప్తి స్వరూపం" అని అభివర్ణించడం అతిశయోక్తి కాదు. ఎందుకంటే, సుప్రసన్నాచార్యుల ఆలోచనా పరిధి కేవలం ఒక ప్రాంతానికో, ఒక కాలానికో పరిమితం కాలేదు; అది విశ్వజనీనమైన భారతీయుల ఆధ్యాత్మిక, సాహిత్య విలువల సమాహారం. ఆయనను విమర్శా రంగంలో హిమవంతునితో పోల్చడం ద్వారా, ఆయనలోని స్థితప్రజ్ఞతను, లోతైన పాండిత్యాన్ని సమాజం గుర్తించింది.?ఈ నవతి మహోత్సవ సభకు ఆచార్య బన్న అయిలయ్య అధ్యక్షత వహించడం ఆ కార్యక్రమానికి ఒక తాత్విక పరిపుష్టిని ఇచ్చింది. సుప్రసన్నాచార్యులను ఒక 'యుగ ప్రవర్తకుడి'గా ఆయన అభివర్ణించిన తీరు, వర్తమాన సాహిత్య రంగంలో ఆచార్యుల వారి స్థానాన్ని సుస్థిరం చేసింది. భాషా సంస్కృతుల పరిరక్షణలో ఆయన ఒక దిక్సూచిగా నిలిచారని, ఆయన చేసిన కృషి రాబోయే తరాలకు ఒక పాఠ్యగ్రంథం వంటిదని పేర్కొనడం సముచితం. ఈ సందర్భంగా వెలువరించిన 'ప్రతిభా సుప్రసన్నము' అనే స్మారక సంచిక ఈ వేడుకలకే మకుటాయమానంగా నిలిచింది. ప్రధాన సంపాదకులు దహగాం సాంబమూర్తి ఈ గ్రంథాన్ని సుప్రసన్నాచార్యుల సాహిత్య వారసత్వానికి ఒక శాశ్వత సాక్ష్యంగా తీర్చిదిద్దారు. ఇందులో ఆయన శిష్యుల అనుభవాలు, ప్రముఖ సాహిత్యవేత్తల విశ్లేషణలు పొందుపరచడం ద్వారా ఒక మహనీయుని జీవిత చిత్రాన్ని సమగ్రంగా ఆవిష్కరించారు.?ఈ వేడుకల వెనుక అభినందన సమితి సభ్యులైన పొట్లపల్లి శ్రీనివాస రావు, కుందావఝల కృష్ణమూర్తి, ప్రధానంగా గిరిజా మనోహరబాబు శ్రమ అద్వితీయమైనది. ఒక క్రమశిక్షణతో కూడిన పద్ధతిలో, ప్రతి అంశాన్ని సమన్వయ పరుస్తూ ఈ సభను ఒక సాహిత్య పండుగలా మలిచిన తీరు అభినందనీయం. ఇరు తెలుగు రాష్ట్రాల నుండి తరలివచ్చిన అంపశయ్య నవీన్, రమా చంద్రమౌళి, గంటా రామన్న, ఆచార్య సుదర్శనరావు, ఆచార్య కాత్యాయని విద్మహే వంటి దిగ్గజాలు సుప్రసన్నాచార్యుల పట్ల తమకున్న గాఢమైన అనుబంధాన్ని, గౌరవాన్ని చాటుకున్నారు. విభిన్న సిద్ధాంతాలకు కట్టుబడిన రచయితలు సైతం సుప్రసన్నాచార్యుల పాండిత్యం ముందు శిరస్సు వంచడం ఆయనలోని సమన్వయ [illegible] నిదర్శనం.?సుప్రసన్నాచార్యుల సాహిత్య ప్రస్థానంలో ఆధ్యాత్మికత ఒక అంతర్లీన ప్రవాహం. అవధాని శ్యామలా ప్రసాద్ ప్రస్తావించినట్లు, ఆచార్యుల ఉపన్యాసాలు వింటుంటే ఒక అద్భుతమైన జ్ఞాన గంగలో ఓలలాడిన అనుభూతి కలుగుతుంది. ఆయన కేవలం పుస్తకాలకే పరిమితమైన పండితుడు కాదు; జీవితాన్ని శాస్త్రంతో, శాస్త్రాన్ని సమాజంతో ముడిపెట్టిన దార్శనికుడు. సభలో పాల్గొన్న వనం లక్ష్మీకాంతరావు, ఎన్.పి.ఎన్. చారి, వీఆర్ విద్యార్థి వంటి ప్రముఖులు ఆయన వ్యక్తిత్వంలోని నిరాడంబరతను, శిష్యవాత్సల్యాన్ని వేనోళ్ల కొనియాడారు.?గురు-శిష్య సంబంధానికి ఆచార్య సుప్రసన్నాచార్యులు ఒక నిలువుటద్దం. ఈ వేడుకల్లో ఆయన శిష్యకోటి ప్రదర్శించిన కృతజ్ఞతాభావం ప్రతి ఒక్కరినీ కదిలించింది. నేటి యాంత్రిక యుగంలో అరుదైపోతున్న 'గురు పరంపర' సంప్రదాయాన్ని ఈ వేదిక పునరుద్ధరించింది. కుటుంబ సభ్యుల భాగస్వామ్యం, ముఖ్యంగా కోవెల సంతోష్ కుమార్ వంటి వారు ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడం, సాహిత్యానికి మరియు సంసారానికి మధ్య ఉండాల్సిన సమతూకాన్ని ప్రదర్శించింది.?మొత్తంగా ఈ నవతి ఉత్సవం ఒక వ్యక్తికి జరిగిన సన్మానం మాత్రమే కాదు; అది తెలుగు భాషా పరిరక్షణకు, సంస్కృతి సంరక్షణకు జరిగిన ఒక గొప్ప పునరంకితం. సాంకేతికత పెరిగి, భాషా విలువలు పడిపోతున్న తరుణంలో, సుప్రసన్నాచార్యుల వంటి మహనీయుల ఆలోచనలు యువతకు దిశానిర్దేశం చేస్తాయి. ఆయన సాహిత్యం ఆలోచనను రేకెత్తిస్తుంది, ఆత్మపరిశీలనకు ప్రేరణనిస్తుంది. "విశ్వదీప్తి" అనే పదానికి సార్థకత చేకూరుస్తూ, ఆచార్య కోవెల సుప్రసన్నాచార్యుల వారి జ్ఞానప్రభలు తెలుగు సాహితీ జగత్తులో నిరంతరం వెలుగుతూనే ఉంటాయి. ఈ వేడుకలు భవిష్యత్ తరాలకు ఒక జ్ఞాన యజ్ఞంగా, ఒక సంస్కృతి సంబరంగా చిరస్మరణీయంగా నిలిచిపోతాయి.

-రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్
కాలమిస్ట్...9440595494

# అబద్ధపు సోషల్ మీడియా వార్తలను నమ్మవద్దు

**-తహసిల్దార్ కృష్ణ చైతన్య**



**చురకలు ప్రతినిధి,కోరుట్ల,మార్చి 27 :** దేశంలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ గ్యాస్ సరఫరా సమృద్ధిగా ఉన్నప్పటికీ కొంతమంది వ్యక్తులు అపోహలు సృష్టిస్తూ నిల్వలు చేసి కృత్రిమ కొరతను కల్పించే ప్రయత్నాలు చేస్తున్నారని కోరుట్ల తహసిల్దార్ కృష్ణ చైతన్య తెలిపారు.ప్రజలు ఇటువంటి తప్పుడు ప్రచారాలను నమ్మకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.కోరుట్ల పట్టణం,మండలంలోని గ్రామాల ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఇటీవల గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్లనువాణిజ్య అవసరాలకు అక్రమంగా వినియోగించడం, నిల్వ చేయడం, బ్లాక్ మార్కెటింగ్ చేయడం వంటి చర్యలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు.గృహ వినియోగానికి మాత్రమే కేటాయించిన ఎల్పీజీ సిలిండర్లను హోటళ్లు,ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు,టీ దుకాణాలు వంటి వాణిజ్య స్థలాల్లో వినియోగించడం చట్ట విరుద్ధమని తెలిపారు.ఇటువంటి చర్యలు ఎస్సెన్షియల్ కమోడిటీస్ చట్టం, 1955 మరియు ఎల్పీజీ (సరఫరా & పంపిణీ నియంత్రణ) ఆర్డర్, 2000 ప్రకారం శిక్షార్హమైన నేరాలని పేర్కొన్నారు. అవసరానికి మించిన ఎల్పీజీ,పెట్రోల్, డీజిల్ నిల్వలు చేయడం కూడా నేరమని,అక్రమ రీఫిల్లింగ్,నిల్వలు,బ్లాక్ మార్కెటింగ్ చేసే వారిపై కేసులు నమోదు చేసి సిలిండర్లు స్వాధీనం చేసుకోవడంతో పాటు లైసెన్సులు రద్దు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు అపోహలకు లోనుకాకుండా అవసరానికి మించిన నిల్వలు చేయరాదని సూచిస్తూ, ఎవరైనా ఎల్పీజీ అక్రమ వినియోగం లేదా నిల్వలు చేస్తున్నట్లు తెలిసిన వెంటనే తహసిల్దార్ కార్యాలయ సిబ్బందికి సమాచారం అందించాలని కోరారు. ప్రజల భద్రత మరియు సరఫరా వ్యవస్థ సక్రమంగా కొనసాగేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తహసిల్దార్ కృష్ణ చైతన్య తెలిపారు.


# కన్నుల పండువగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

**-భక్తిశ్రద్ధలతో పట్టువస్త్రాలు తలంబ్రాలు సమర్పించిన కౌన్సిలర్ మేడిపల్లి శిరీష శేఖర్ రెడ్డి**

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్**



**చురకలు ప్రతినిధి కోరుట్ల మార్చి 27 :** కోరుట్ల పట్టణంలోని 6వ వార్డు పరిధిలో ఉన్న యేకిన్‌పూర్ గ్రామంలో శుక్రవారం శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు గ్రామంలోని పంచముఖ ఆలయ ప్రాంగణంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని తిలకించారు. ముందుగా వార్డు కౌన్సిలర్ మేడిపల్లి శిరీష శేఖర్ రెడ్డి తమ కుటుంబ సభ్యులతో కలిసి స్వగృహం నుంచి స్వామివారికి సమర్పించేందుకు మెట్టెలు పుస్తెలు పట్టువస్త్రాలు ముత్యాల తలంబ్రాలను తలపై ధరించి భక్తిశ్రద్ధల తో శోభాయాత్రగా ఆలయానికి తీసుకువచ్చారు మంగళవాయిద్యాలు కోలాటాల నడుమ సాగిన ఈ ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.అనంతరం ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా వాటిని స్వీకరించి స్వామి వారికి సమర్పించారు వేదపండితుల మంత్రోచ్చారణలు మంగళవాయిద్యాల మధ్య సీతారాముల కళ్యాణం కనులపండువగా సాగింది జీలకర్ర-బెల్లం మాంగళ్యధారణ తలంబ్రాల ఘట్టాలను భక్తులు భక్తి పరవశంతో వీక్షించారు. ఈ కార్యక్రమానికి కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు మహిళలు గ్రామ ప్రజలు వేలాదిగా పాల్గొని జై శ్రీరామ్ నినాదాలతో ఆలయ ప్రాంగణాన్ని మారుమోగించారు. ఈ కార్యక్రమంలో వీడీసీ సభ్యులు అంజన్న మాలధారణ స్వాములు గ్రామ పెద్దలు యువకులు వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.



# మున్నూరు కాపులకు ఆలయ చైర్మన్ పదవి ఇవ్వాలి

**-మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు వినతి**

**-ఘనంగా మున్నూరు కాపు దినోత్సవం**



**చురకలు విలేకరి, ధర్మపురి మార్చి 27 :** మున్నూరు కాపు లకు ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ చైర్మన్ పదవి ఇవ్వాలని, అదేవిధంగా ధర్మపురి మార్కెట్ కమిటీ చైర్మన్ ఇవ్వాలని మరియు మున్సిపల్ ఎక్స్ అఫీసియో సభ్యులను మున్నూరుకాపుల కు ఇవ్వాలని కోరుతూ ధర్మపురి పట్టణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు శుక్రవారం శ్రీరామ నవమి మరియు మున్నూరు కాపు దినోత్సవం సందర్భంగా పట్టణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని పలు వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘ అధ్యక్షుడు చిపిరిశెట్టి రాజేష్ మాట్లాడుతూ అందరూ రాముణ్ణి ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని, మున్నూరు కాపులు ఐకమత్యంతో ఉండి రాముని ధర్మం తో మున్నూరు కాపులకు నామినేటెడ్ పదవులలో తగిన గౌరవం కల్పించాలని కోరారు.గత 40 సంవత్సరాల నుండి కాపులకు దేవస్థాన చైర్మెన్ పదవి ఇవ్వలేదని మున్నూరు కాపు కులస్థులకు ఈ సారి అవకాశం కల్పించాలని, అదేవిదంగా మార్కెట్ కమిటీ చైర్మన్ విషయంలో మున్నూరు కాపులకు అవకాశం కల్పించాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘము ప్రధాన కార్యదర్శి బండి మహేష్,నాయకులు, సౌల భీమయ్య, కస్తూరి మురళి సిపతి సత్యనారాయణ, ఇమ్మడి శ్రీనివాస్ ఆశెట్టి శ్రీనివాస్, సంగి నరసయ్య, మున్నూరు కాపు సంఘ కుల తదితరులు పాల్గొన్నారు.



## మూలరాంపూర్‌లో శ్రీరామనవమి ఉత్సవం ప్రారంభం



**చురకలు విలేఖరి ఇబ్రహీంపట్నం మార్చి (27) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని మూలారంపూర్ గ్రామంలో శుక్రవారం శ్రీరామ నవమి ఉత్సవాలు ప్రారంభించారు.ఆలయ ప్రాంగణంలో సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.2026 శ్రీరామనవమి సందర్భంగా మొట్టమొదటిసారి ఉత్సవాలు ప్రారంభించినట్లు సర్పంచ్ కానుగంటి లాస్య ప్రియ రాజశేఖర్ తెలిపారు.ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ పందిరి నర్సయ్య , నాయకులు రెంక రాజేష్,నీలి లచ్చన్న,కట్కాశీ తిరుపతి ,నల్ల రాజేందర్,మహాజన్ శ్రీకాంత్,భాశెట్టి నరేష్ ,సుంచు రణధీర్, బర్కం ప్రశాంత్, సుంచు శేఖర్, సుధాకర్ గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారం శ్రీరాములోరి కళ్యాణంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,మార్చి 27 :** శ్రీరామనవమి సందర్భంగా ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండల కేంద్రంలోని శ్రీరామాలయంలో శుక్ర వారం నిర్వహించిన శ్రీసీతారాముల కళ్యాణమహోత్సవంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మంత్రి అడ్లూరికి ఘన స్వాగతం పలికారు. శ్రీ సీతారాముల ఆశీస్సులతో తెలంగాణ ప్రజలు, నియోజక వర్గంలోని ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మంత్రి అడ్లూరి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు,భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు



**చురకలు,విలేఖరి,వెల్గటూర్, మార్చి 27 :** శ్రీ రామనవమి పర్వదినం పురస్కరించుకొని గ్రామగ్రామాన శుక్రవారం పలుఆలయాల్లో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం భక్త ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా వేసిన కళ్యాణ మండపంలో ఉత్సవ మూర్థులను పట్టువస్త్రాలు, పుష్పాలతో అలంకరించి పెళ్ళిపీటలపై ఆశీనులను చేసి వేదబ్రాహ్మణుల మంత్రోశ్చరణల మధ్య అంగరంగ వైభవంగా శ్రీసీతారాముల కళ్యాణోత్సవాన్ని జరిపించారు. స్వామివారి తలంబ్రాలు, పట్టువస్త్రాలను మేళతాళాల మధ్య భక్తులు ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు.కళ్యాణం అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.ఉమ్మడి వెల్గటూర్ మండలంలోని రాజక్కపల్లె, కుమ్మరిపల్లె, పాశిగామ,స్థంభంపల్లి,కొత్తపేట, రాజారాంపల్లి,తదితర గ్రామాల్లో భక్తుల కోలాహలం మధ్య కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం శ్రీరామ నవమి వేడుగలు ఘనంగా నిర్వహించారు.ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు,పుర ప్రముఖులు,ఆంజనేయస్వామి మాలాదారులు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొని రాములోరికళ్యాణాన్నివీక్షించి కట్నకానుకలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

# కమనీయం... రమణీయం... సీతా రాముల కళ్యాణం...

**-జగిత్యాల జిల్లాలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు**

**-భక్తులను ఆకట్టుకున్న రిటైర్డ్ ఏఎస్సై బృందం వేషాధారణలు**



**జగిత్యాల ప్రతినిధి,మార్చి 27 :** శ్రీ సీతారాములా కళ్యాణం చూతం రారండి అంటూ ఆలయాలకు పెద్దఎత్తున తరలి వెళ్లిన భక్తులు కళ్యాణన్ని తిలకించి పునీతులయ్యారు.జగిత్యాల జిల్లా వ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి.ఆలయాల్లో శ్రీ సీతారాముల కల్యాణాన్ని వేద బ్రహ్మణోత్తములు అంగరంగ వైభవంగా, శాస్త్రోక్తంగా,కన్నులపండువగా నిర్వహించారు.ఆలయాల సమీపంలో అందంగా అలంకరించిన ప్రత్యేక మంటపాలపై సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఉంచి పట్టు వస్త్రాలు అలంకరించి సీతమ్మ మెడలో రామయ్య తాళి కట్టే ఘట్టాన్ని బ్రహ్మనోత్తములు చక్కగా వివరిస్తూ ముత్యాల తాళంబ్రాలు పోస్తూ కల్యాణ తంతును వైభవంగా జరిపించారు.జగిత్యాల ధరూర్ క్యాంపు లోని రామాలయంలో కల్యాణన్ని భక్తి శ్రద్ధలతో కన్నులపండువగా నిర్వహించారు.జగిత్యాల పట్టణంలోని విద్యానగర్ సీతా రామచంద్ర స్వామి ఆలయంలో,జగిత్యాల సమీపంలోని చిన్న గట్టు ఆంజనేయ స్వామి ఆలయా ల్లో పెద్ద ఎత్తునా భక్తులు పాల్గొనగ సీతారాములా కళ్యాణం ఘనంగా నిర్వహించారు.కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో సీతారాములా కళ్యాణ మహోత్సవాన్ని తిలకించెందుకు భక్తులు భారీగా తరలి రావడంతో దర్శనానికి ఎక్కువ సమయం పట్టింది. అనంతరం అర్చకులు, పూజారులు స్వామి వారల కల్యాణన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. జగిత్యాలలోని మార్కండేయ స్వామి ఆలయంతో పాటు పట్టణంలోని వివిద ప్రాంతాల్లో జరిగిన శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరిగాయి.జిల్లాలోని ధర్మపురి,బతికేపల్లి, చందయ్యాపల్లె, చిన్నాపూర్,రాయికల్, గొల్లపల్లి,నేరెళ్ల, దొంతాపూర్,మేడిపల్లి, కొడిమ్యాల, పూడూర్,వెల్గటూరు ,పెగడపల్లి,లక్ష్మీపుర్, బీరుపూర్, పెంబట్ల దుబ్బారాజన్న ఆలయంలో శ్రీరామ నవమి ఉత్సవాలను ఘనంగా జరిపించారు.భక్తులు ఉదయాన్నే ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు చేసీ మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారల కళ్యాణం సందర్భంగా రిటైర్డ్ ఏఎస్సై మల్లేశం బృందంవేశాధారణలు భక్తులను ఆకట్టుకున్నాయి. శ్రీరామనవమి సందర్బంగా ఆలయాల కు భక్తుల తాకిడి పెరిగింది.జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్,ఎమ్మెల్సీ ఎల్.రమణ,మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి,మున్సిపల్ ఛైర్మెన్లు సమిండ్ల వాణి,నాగలక్ష్మి,రవీందర్,లింబాద్రి, గంగాధర్,మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్, మాజీ మున్సిపల్ ఛైర్మెన్లు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి,గిరి నాగభూషణం, దేశాయ్,కౌన్సిలర్లు ఆరవ లక్ష్మి, మానపురి పవిత్ర మహేష్,పద్మా సింగరావు,కోరుకంటి రాము,గాజుల లావణ్య, ప్రముఖులు చిట్ల అంజన్న, అశోక్ రావు, సంకోజు వెంకటరమణ, టివి సత్యం,జగిత్యాల జిల్లా సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి,చిట్ల శంకర్,అన్నల్ రెడ్డి,వేముల రాజిరెడ్డి,హరిచరణ్ రావు,పిట్ట లింగారెడ్డి,పిట్ట రాజన్న,ఆయన్స్ రెడ్డి,గంగాధర్,రమణ,లింబాద్రి, ఆది శ్రీనివాస్,సిద్ధం రాజశేఖర్,జంగిలి చంద్రమౌళి,అక్ష,ఆధ్వి,బాలకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసీతారామచంద్రుల వారి తిరుకళ్యాణ మహోత్సవం

**చురకలు ప్రతినిధి కోరుట్ల మార్చి 27 :** కోరుట్లలో శ్రీ సీతారామచంద్రుల వారి తిరుక్కళ్యాణ మహోత్సవం ఆలయ ప్రధాన అర్చకులు శివకుమార్ సారథ్యంలో వైభవంగా నిర్వహించారు శుక్రవారం లోకకల్యాణార్థం అవతరించిన శ్రీరాముని తిరునక్షత్రం సందర్భంగా అభిజిత్ లగ్న పుష్కరాంశ సుముహూర్తంలో ఉదయం 11:45 గంటలకు వేదబ్రాహ్మణుల వేదమంత్రోచ్చరణల మధ్య కళ్యాణం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలంలో న్యాయవాది తోట ఆంజనేయులు రూ. 5,516కు లడ్డూను దక్కించుకుని స్వామివారి కృపకు పాత్రులయ్యారు అనంతరం జరిగిన మహా అన్నదాన కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు అయిలాపూర్ గ్రామానికి చెందిన శ్రీ వారి కళా సమితి ఎస్వీకే మ్యూజిక్ స్టూడియో ఆధ్వర్యంలో గాన గంధర్వుడు డా. రాజోజు భూమేశ్వర్ నాయకత్వంలో ప్రత్యేక సంగీత విభావరి నిర్వహించగా భక్తులు మంత్ర ముగ్ధులయ్యారు ఈ కార్యక్రమంలో వనపర్తి రాజశేఖర్ కైరంకొండ కిషన్ కటుకం ప్రభు కొక్కుల మురళి ఇల్లెందుల లక్ష్మీనర్సయ్య గాయని ప్రహ్లాద అరుణ తదితరులు భజనలు ఆలపించారు ఈ వేడుకలో ఆలయ అధ్యక్షులు వనతడుపుల మురళి



ఉపాధ్యక్షులు పాయికారి రవీందర్ ప్రధాన కార్యదర్శి అడువాల ప్రభాకర్ సహాయ కార్యదర్శి చిద్రాల రాము కోశాధికారి గడ్డం రాజేంద్ర ప్రసాద్ సాంస్కృతిక కార్యదర్శి కటుకం సునీల్ కార్యవర్గ సభ్యులు శ్రీరామ నవమి సేవాదళ్ సభ్యులు ప్రజాప్రతినిధులు జిల్లా అధికారులు పోలీస్ సిబ్బంది భక్తులు హనుమాన్ భక్తులు మాలధారణ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ చరిత్రకారుడు జైశెట్టి రమణయ్య మృతి

**-తన గురువు మృతికి సంతాపం తెలిపిన మాజీ సీఎం కేసిఆర్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 27:** జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ చరిత్రకారుడు జైశెట్టి రమణయ్య(85) శుక్రవారం అనారోగ్యం తో బాధపడుతూ మృతి చెందారు. జైశెట్టి రమణయ్య 1939లో జైశెట్టి శివానందం గంగుబాయి దంపతులకు జన్మించారు. సిద్దిపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో,డిగ్రీ కళాశాలలో హిస్టరీ లెక్చరర్గా మాజీ సీఎం కేసిఆర్ కు చరిత్ర పాఠాలు బోధించారు. జైశెట్టి రమణయ్య సౌత్ ఇండియా టెంపుల్స్ అనే పరిశోధనాత్మక గ్రంథాన్ని సమ ర్పించి పిహెచ్డి పట్టానుఅందుకున్నారు. ఆయన సేవలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ పురస్కారం అందించింది.సీఎం హోదాలో కేసిఆర్ జగిత్యాల పర్యటనకు వచ్చి సమయంలో తన గురువు జైశెట్టి రమణయ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

**మాజీ సీఎం కేసిఆర్ సంతాపం...**

ప్రముఖ చరిత్రకారుడు, తన గురువు జైశెట్టి రమణయ్య మృతి పట్ల మాజీ సీఎం, బిఆర్ఎస్ అధినేత కేసిఆర్,తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితలు ప్రగాఢ సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా జైశెట్టి రమణయ్యతో తమకు ఉన్న అనుబంధాన్ని వారు స్మరించుకున్నారు. రమణయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.



## ఆధ్యాత్మిక ఆర్యవైశ్య కుటుంబం ఆధ్వర్యంలో అన్నదానం

**-డాక్టర్. శ్రీనివాస్, నాగరత్నల ఔధార్యం**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల,మార్చి 27 :** జగిత్యాల ఆధ్యాత్మిక ఆర్యవైశ్య కుటుంబం ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్.రాచకొండ శ్రీనివాస్-డాక్టర్.నాగరత్న దంపతుల గారి సౌజన్యంతో అన్న ప్రసాదం వితరణ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల పట్టణ సిఐ కరుణాకర్ హాజరై అన్నదానం ప్రారంభించారు. వాసవి మాత జన్మ నక్షత్రంతో పాటు శ్రీరామనవమి శుభదినం రెండూ ఒకే రోజు రావడం ఈ సందర్బంగా 300 మందికి దాతల సహకారంతో అన్నదానం చేశామని ఆధ్యాత్మిక కుటుంబం నిర్వాహకులు సూర శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బాసెట్టి ప్రభాకర్,యాంసాని శ్రీనివాస్,ఎలిమిల్ల సాగర్, జిల్లా ప్రకాష్, రాయశీచు హరీష్,గుడిసె భద్రయ్య,మోటూరు సంపత్,మంచాల లచ్చన్న, కట్కూరి చంద్రమౌళి,అశోక్, సత్తన్న,సంపత్,రమేష్, కృష్ణ, శ్రీనివాస్, మహేష్, సూర్య ప్రకాష్, సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**చురకలు విలేకరి,మల్లాపూర్,మార్చి 27 :** మల్లాపూర్ మండలంలోని సిరిపూర్ గ్రామంలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య సీతారాముల కల్యాణం ఆలయ కమిటీ, గ్రామాభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో కన్నుల పండువగా చేపట్టారు.పలువురు ప్రజాప్రతినిధులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేపట్టగా ఆలయ,వీడీసీ కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించారు. కల్యాణంలో పాల్గొన్న భక్తులకుఅన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## శివాంజనేయస్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు



**చురకలు విలేకరి,జగిత్యాల,మార్చి 27 :** జగిత్యాల అర్బన్ మండలం గోపాలరావుపేట గ్రామంలో శివ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవంలో మాజీ జడ్పీ చైర్పర్సన్ దంపతులు దావ వసంత సురేష్ తిప్పన్నపేట గ్రామ సర్పంచ్ దంపతులు దావ జల తిరుపతిలు హజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ జడ్పీ చైర్పర్సన్ మాట్లాడుతూ ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని,శ్రీ సీతారాముల చల్లని దీవెనలు ప్రజలపై ఉండాలని స్వామివారిని కోరుకున్నారు. జగిత్యాల జిల్లా,నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీపై వ్యాఖ్యలు సరికావు

**-కేసారపు చంద్రయ్య ఖండన**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 27 :** సంక్షేమ పథకాలకే ఇందిరా గాంధీ పేరు పెట్టామని స్పష్టం తెలంగాణ అసెంబ్లీలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీపై చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని,అవి ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని,



సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తాడిచెర్ల గ్రామ కాంగ్రెస్‌శాఖ అధ్యక్షుడు కేసారపు చంద్రయ్య తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశానికి విశేష సేవలు చేసిన ఇందిరా గాంధీ పేరు మీద అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం గర్వ కారణమని పేర్కొన్నారు. పేద ప్రజల అభివృద్ధి,మహిళల సాధికారత కోసం ఆమె చేసిన కృషిని దేశప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని అన్నారు. చరిత్రను వక్రీకరించే వ్యాఖ్యలు చేయకూడదు. రాజకీయ ప్రయోజనాల కోసం జాతీయ నాయకులపై అనుచితవ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని కేసారపు చంద్రయ్య అన్నారు. ప్రజల సంక్షేమం కోసం అమలు చేసిన పథకాలకు ఇందిరా గాంధీ పేరు పెట్టడం ఆమె చేసిన సేవలకు గౌరవ సూచకమని స్పష్టం చేశారు. ప్రజల మనోభావాలను గౌరవించాలి. ప్రజల విశ్వాసం పొందిన జాతీయ నాయకులపై వ్యాఖ్యలు చేసే సమయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. రాజకీయాల్లో పరస్పర గౌరవం, విలువలు పాటించడం అవసరమని అన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీసీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం

**-రామ నామస్మరణతో మారుమోగిన భక్తి సంఘం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 27 :** శ్రీరామ నవమి సందర్భంగా శుక్రవారం ఎల్లారెడ్డిపేట మండలంలోని పలు గ్రామాల్లో పలు దేవాలయాల్లో అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా జరిగింది. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సత్సంగ సదనం శ్రీ శ్రీ శ్రీ సరస్వతి గోవిందరాజుల చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం సందర్భంగా మార్కండేయ గుడి నుండి ఎదురు కోల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బ్రహ్మశ్రీ రాచర్ల దయానంద్ శర్మ ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు ఎదుర్కోళ్లకు సంబంధించిన పండ్లు పలహారాలను భక్తిశ్రద్ధలతో ఊరేగింపు సత్సంగ సదనం వరకు వెళ్లారు. బ్రాహ్మణోత్తములు బ్రహ్మశ్రీ దయానంద్ శర్మ ఆధ్వర్యంలో సత్సంగ సదనం అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్రస్వామివారి కళ్యాణం శుక్రవారం 11: 05 నిమిషములకు అంగరంగ వైభవంగా ఎంతో వైభవంగా జరిగింది. 500 మందికి పైగా ఒకేసారి కూర్చుండి భోజనం తినే విధంగా సరికొత్త హంగులతో శ్రీశ్రీశ్రీ సరస్వతి గోవిందా రాజు పేరిట భోజనాశాలను నిర్మించారు ఈ సందర్భంగా భోజనశాలను సత్సంగ సదన అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. రాములోరి కళ్యాణం సందర్భంగా ఎస్సై రాహూల్ రెడ్డిస్వామివారిని దర్శించుకున్నారు, సుమారు 800 మంది భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి ఒడి బియ్యం పోసి మొక్కులు చెల్లించు కున్నారు,అనంతరం పాల్గొన్న భక్త కోటికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు,కమిటీ ప్రతినిధులు భూపతి సార్,రాంరెడ్డి,కిషన్ రెడ్డి, ద్యాప దేవయ్య యాదవ్ గంప నాగేంద్రం గుప్తా,రాము గుప్తా,లక్ష్మి నారాయణ గుప్తా, బోమ్మకంటి రాజయ్య గుప్తా, గుండం రాజిరెడ్డి,బండారి బాల్ రెడ్డి ,మేగి నర్సయ్య వంగ గిరిదర్ రెడ్డి ముత్యాల పల్లవి ప్రభాకర్ రెడ్డి పోతు ఆంజనేయులు,గంట వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొని స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించు కున్నారు,మండల కేంద్రంలో సద్ది మద్దుల రెడ్డి సంఘం ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో,రాచర్ల గొల్లపల్లి మూడుగుళ్ళ వద్ద, బండ లింగంపల్లిలో,నారాయణపూర్‌లో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం పండగ జరిగాయి.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

**చురకలు విలేఖరి వీణవంక మార్చి 27 :** వీణవంక మండలంలో శ్రీరామ నవమిని పురస్కరించుకుని శుక్రవారం హిమ్మత్ నగర్, తో పాటు పలు గ్రామాల్లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చా రణల మధ్య, మంగళ వాయిద్యాల మోతతో సీతారాముల కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. మండల పరిధిలోని ప్రధాన దేవాలయాల్లో ఉదయం నుండే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. రామాలయాలను విద్యుత్ దీపాలు, పూల మాలలతో సుందరంగా అలంకరించారు. కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జడల శ్రీకాంత్,ఆలయ చైర్మన్ నల్ల తిరుపతిరెడ్డి,ఉప సర్పంచ్



శ్రీనివాస్,గెల్లు కొమురయ్య, గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 27 :** కమాన్ పూర్ మండలంలో శ్రీరామనవమి వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించు కున్నారు. మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో హనుమాన్ సేవాసమితి వారు సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గుండారం లోని భక్తాంజనేయ స్వామి ఆలయంలో



సీతారాముల కళ్యాణాన్ని భారీ ఎత్తున నిర్వహించారు. అలాగే రాజాపూర్ హనుమాన్ దేవాలయంలో పేరా పల్లి హనుమాన్ దయవాలయంలో రొంపి కుంట ఆంజనేయ స్వామి ఆలయంలో, జూలపల్లి భక్తాంజనేయ స్వామి ఆలయంలో, సిద్ది పల్లె, పెంచికలపేట, తదితర గ్రామాల్లో సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించు కున్నారు. ఈ సందర్భంగా సీతారాముల ప్రతిమలను అలంకరించారు. పలువురు పట్టు వస్త్రాలను సమర్పించారు. గ్రామ గ్రామాన సీతారాముల నామ స్వరణతో మార్మోగిపోయాయి. భక్తులు భారీ ఎత్తున హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. వేద పండితుల మంత్రాల చాలా మధ్య సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు.

# కేటీఆర్‌ను ఆత్మీయ ఆలింగనం చేసుకున్న వృద్ధురాలు సత్తవ్వ

**-అవ్వ అభిమానానికి తన్మయత్వం చెందిన కేటీఆర్**

**-అందరిని ఆకర్షించిన కేటీఆర్ వృద్ధురాలి ఆత్మీయత**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 27 :** ఎల్లారెడ్డి పేట మండలంలోని బొప్పాపూర్,గొల్లపల్లి గ్రామాలలోని మూడుగుల్ల ఆలయంలో జరిగిన శ్రీ సీతారామ ఆలయంలో జరిగిన శ్రీ సీతారామ ఆలయంలో నిర్వహించిన కల్యాణ వేడుకల్లో హాజరైన సిరిసిల్ల ఎంఎల్ఎ కేటీఆర్‌ను గొల్లపల్లి కి చెందిన క్యా రామ్ సత్తవ్వ అనే వృద్ధురాలు కలిసి ఆత్మీయ ఆలింగనం చేసుకుంది. మీరు బాగుండాలి ,పెద్దాయన కేసిఆర్ సార్ బాగుండాలి అంటూ కేటిఆర్‌ను ఆలింగనం చేసుకోవడంతో ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# శ్రీఆంజనేయస్వామి విగ్రహాలకు చందనంతో అలంకరణ






**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 27 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని 13 శ్రీఆంజనేయస్వామి విగ్రహాలకు శ్రీరామ నవమి సందర్భాన్ని పురస్కరించుకొని 74మంది శ్రీఆంజనేయస్వామి మాలన దారులతో కలిసి శ్రీ లక్ష్మీ కేశవ పెరుమళ్ళ ఆలయ చైర్మన్ ఫారి పెల్లి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం చందనంతో అలంకరణ చేశారు. అనంతరం శ్రీఆంజనేయస్వామి మాలనదారులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. చందన అలంకరణ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు పారి పెల్లి సంజీవరెడ్డి బంధారపు గంగారెడ్డి మానుక నాగరాజుయాదవ్‌లు ఉన్నారు.

# వేడుకల్లో పాల్గొన్న శీను బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 27 :** రామగిరి మండలం వకీల్ పల్లెలో ప్లాట్లలో జరిగిన వేడుకల్లో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పిసిసి ప్రధాన కార్యదర్శి శీను బాబు పాల్గొన్నారు. రామగిరి మండలం వకీల్ పల్లి శ్రీశ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరాముల వారి కళ్యాణం లో పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ దుదిల్ల శ్రీను బాబు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ పన్నూర్ సర్పంచ్ చిందం మహేష్ కమాన్పూర్ ఏఎంసి డైరెక్టర్ గుగులోత్ ప్రవీణ్ కుమార్ ఎస్సీ సెల్ గండే పోషం రామగిరి మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోత్కూరి మోత్కూరి అవినాష్ గౌడ్ ఎన్ ఎస్ యు ఐ మోత్కూరి నవీన్ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాములోరి కళ్యాణ వేడుకల్లో కెటిఆర్ పూజలు

## -శ్రీరామ నవమి వేడుకలకు హాజరైన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 27 :** ఎల్లారెడ్డిపేట మండలం లోని పలు గ్రామాలలోని ఆలయాలలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మండలంలోని గొల్లపల్లి బొప్పాపూర్ గ్రామాల మూడుగుల్ల హనుమాన్ ఆలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకల్లో సిరిసిల్ల నియోజక వర్గం శాసన సభ్యులు ,బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు.ఆలయంలో శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించుకొని మొక్కుకున్నారు.ఆలయానికి చేరుకున్న కేటీఆర్‌కు జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య,చీటీ నర్సింగరావు,మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణ్‌రావులు స్వాగతం పలికారు.కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు బొళ్ళు మల్లయ్య యాదవ్ కుటుంబ సభ్యులు,సర్పంచులు ఇల్లెందుల గీతాంజలి,కొండ రమేష్గౌడ్ ,జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు కృష్ణారెడ్డి పాల్గొని కేటీఆర్‌తో కలిసి పూజలు నిర్వహించారు.శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణ వేడుకలను ఆలయ ప్రధాన పూజారి బ్రహ్మశ్రీ కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో పలువురు పూజారులు సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించారు. సీతారాముల కళ్యాణ అనంతరం పలువురు మహిళలు స్వామి వారికి ఒడిబియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ వేడుకల్లోఎల్లారెడ్డిపేట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,భక్తులు,ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది.

# వాడ వాడలా.. శ్రీరామనవమి సందడి



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మార్చి 27 :** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని హుజూరాబాద్ పట్టణంలో శుక్రవారం వాడవాడలా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాల సందడి కనిపించింది. పెద్ద ఎత్తున భక్తులు కళ్యాణ మహోత్సవాలకు హాజరయ్యారు. తమ ఇళ్ల నుండి తలంబ్రాలు తీసుకువెళ్లి సమర్పించారు. స్థానిక మున్సిపల్ చైర్పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ దంపతులు పలు కళ్యాణ మహోత్సవాలకు హాజరయ్యారు. హుజురాబాద్ లోని రామాలయంలో ఆలయ అర్చకులు శ్రీధరాచార్యులు, వ్యాపారవేత్త క్యాస చక్రధర్ ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం జరిగింది. 22వ వార్డు బుడిగ జంగాల కాలనీలో మాజీ కౌన్సిలర్ పోరెడ్డి రజిత శంతన్ రెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణం జరిగింది. పాటి మీద ఆంజనేయ స్వామి దేవాలయంలో అర్చకుడు తిరుమల్, విద్యావేత్త జగన్, మాజీ మున్సిపల్ చైర్మన్ గందే రాధిక శ్రీనివాస్ ఆధ్వర్యంలో కళ్యాణం జరిగింది.విద్యానగర్లో కౌన్సిలర్ మంచికట్ల ప్రశాంతిమురళి ఆధ్వర్యంలో కళ్యాణం జరిగింది. హుజురాబాద్ అయ్యప్ప స్వామి ఆలయంలో కళ్యాణం జరిగింది. కళ్యాణోత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. చెల్పూరులోని ఆంజనేయ స్వామి ఆలయంలో కళ్యాణం జరగ్గా గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అలాగే పలు ఆలయాల్లో, వీధుల్లో కళ్యాణ మహోత్సవాలు జరిగాయి. రాజకీయ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు కళ్యాణ మహోత్సవాలకు హాజరయ్యారు.

# మహిళలు సమాజ దిశా నిర్దేశకులు : వాక్యోపదేశకులు విజయ రాణి

**చురకలు ప్రతినిధి,మంథని, మార్చి 27 :** మహిళలు సమాజ దిశా నిర్దేశకులని వాక్యోపదేశకులు విజయ రాణి అన్నారు.శుక్రవారం మంథని పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరంలో జరిగిన ఇండియా మిషన్ ప్రాంతీయ స్త్రీలకూడికలో ఆమె వార్షి కోపదేశం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు కుటుంబాన్ని సంఘాన్ని సమాజాన్ని దిశా నిర్దేశం చేస్తారని పిల్లలను చిన్ననాటి నుండే ఆధ్యాత్మిక రంగంలో నడిపిస్తూ క్రమశిక్షణలో పెంచుతారని ఆమె పేర్కొన్నారు. పరిశుద్ధ గ్రంథం బైబిల్ లో మహిళలు కుటుంబాలను సంఘాలను అభివృద్ధి పరచడంలో గొప్ప పాత్ర పోషించారని ఆమె పేర్కొన్నారు. పిల్లలను ప్రతి ఆదివారం చర్చికి తీసుకెళ్లడం సండే స్కూల్ హాజరు అయ్యేటట్లు చేయడం బైబిల్ చదవడం ప్రార్థనలు చేయడం నేర్పిస్తూ చిన్ననాటి నుండే ఆధ్యాత్మికత పెంపొందించాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా మహిళలకు బైబిల్ క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సీయోను ప్రార్థన మందిరం పాస్టర్లు దూడ మహేష్, మంథని మార్క్



అజ్మీరా దయారాజు,చిప్పకుర్తి సుధాకర్, సంఘ పెద్దలు అంకరికుమార్,మంథని ప్రసాద్, అందె రమేష్, రామగిరి కుమార్, దాసరి సదానందం, సీయోను స్త్రీల సమాజం నాయకులు హేమలత, పద్మజ, హేమలత, రేఖ,షారోన్, దీనమ్మ, విజయ, కవిత సువార్తతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

**చురకల విలేకరి ఇబ్రహీంపట్నం మార్చ్ (27) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదురు గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయం నిర్మించి 42 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా వార్షిక బ్రహ్మోత్సవాలు మార్చ్ 29 మొదలుకొని 31 వరకు జరిగే ఉత్సవాలకు రావాలని శుక్రవారం



కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబద్రి,మెట్ పల్లి సిఐ అనిల్ కుమార్, ఇబ్రహీంపట్నం తాహసిల్దార్ వరప్రసాద్, ఎస్ఐ లు నవీన్ కుమార్ ,అనిల్ ను సర్పంచ్ బండి రాజేష్ ,దేవాలయ కమిటీ చైర్మన్ తైదపెల్లి రాజు,ఎర్ర నరేష్, బండి శ్రీనివాస్,వడ్ల రాజేష్ లు కలిసి ఆహ్వాన పత్రికలు అందజేసి ఉత్సవాలకు హాజరు కావాలని కోరారు.

## వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 27 :** పెద్దపల్లి పట్టణంలోని శాస్త్రినగర్,శాంతి నగర్,శ్రీరామ్‌నగర్,రంగంపల్లి శ్రీ.రామనవమి మహోత్సవని పురస్కరించుకొని శుక్రవారం రోజున పలు రామాలయాల్లో శ్రీ.సీతారాముల కల్యాణాన్ని వీక్షించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు నిర్వహించారు.ముందుగా అర్చకులు గ్రామ ప్రజలు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.తదుపరి ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు.ఈ ఈ కార్యక్రమంలో మునిసిపల్ చెర్మన్ నుగుల్లా మల్లయ్య,మార్కెట్ చైర్మన్, పలు గ్రామాల సర్పంచులు,కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పుట్టినరోజు వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 27 :** కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు మాజీ ఎంపీపీ, శ్రీ ఆదివార స్వామి ఆలయ మాజీ చైర్మన్, తనయుడు ఇనగంటి రామారావు పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలో రామారావు యూత్ సభ్యుల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆదివార స్వామి క్షేత్రంలో రామారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు ఆయనకు పుట్టినరోజు వేడుకల సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ఎస్ అన్వర్ అంబిరి శ్రీనివాస్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ ,ఉపసర్పంచ్ రఫిక్ సోహెల్, సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్ , జంగేపల్లి రవి, జంగేపల్లి శ్రీనివాస్, కొసన అనిల్, మల్యాల మహేష్, తదితరులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 27 :** కమాన్‌పూర్ మండల కేంద్రంలోని కమాన్ పూర్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు చాట్ల గట్టయ్య తల్లి మరణించగా వారి కుటుంబాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎస్ అన్వర్ పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.వారితోపాటు మాజీ కో ఆప్షన్ మెంబర్ మహమ్మద్ ముస్తక్,యూత్ కాంగ్రెస్ డివిజన్ నాయకులు యూసఫ్ లల్లు , మాజీ ఉపసర్పంచ్ కలియుముద్దీన్, మైనార్టీ నాయకులు మెహరాజ్ హైమద్ ఖాన్, యూత్ కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్, నజీబ్, అఫ్రోజ్ ఖాన్ రెండో వార్డ్ మెంబర్ గుంజపడుగు నవీన్ పాల్గొని నివాళు లర్పించారు.

### మారుమూల శాసనాల నుండి

# ఉద్యమ సిద్ధాంతాల వరకు రమణయ్య ప్రయాణం

**-చరిత్రను జీవింపజేసిన మహామేధావి జైశెట్టి రమణయ్య**

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్**
**కాలమిస్ట్...9440595494**

తెలంగాణ వైతాళికుడు, చారిత్రక పరిశోధనా శిఖరం, ఉద్యమ సిద్ధాంత వేత్త డాక్టర్ జైశెట్టి రమణయ్య నిర్యాణం కేవలం ఒక వ్యక్తి భౌతిక నిష్క్రమణ మాత్రమే కాదు;అది ఒక సమగ్ర జ్ఞాన సంపదకు,ఒక సజీవచరిత్రకు ముగింపు. 2026 మార్చి 27న జగిత్యాలలోని తన నివాసంలో ఆయన కన్నుమూయడం తెలంగాణ మేధో ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది.చరిత్రను శ్వాసగా,పరిశోధనను జీవితంగా, సమాజాన్ని తన ఆలోచనల కేంద్రంగా చేసుకున్న మహనీయుని లేకపోవడం తెలంగాణ సామాజిక,సాంస్కృతిక, విద్యా రంగాలకు తీరని లోటు.ఆయన జీవితం,కృషి,ఆలోచనలు-తెలంగాణ చరిత్రలో ఒక ప్రకాశవంతమైన అధ్యాయంగా నిలిచిపోతాయి.జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన రమణయ్య సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయుడిగా తన సేవలను ప్రారంభించి,విద్యను కేవలం పాఠ్యాంశాల బోధనగా కాకుండా, చైతన్యాన్ని రగిలించే సాధనంగా భావించారు.ఆయన తరగతులు కేవలం బోధనకు మాత్రమే పరిమితం కాకుండా ,చరిత్రపై ఆసక్తిని పెంపొందించే వేదికలుగా మారేవి.అదే వేదికలో విద్యార్థిగా ఉన్న కల్వకుంట్ల చంద్రశేఖర రావు అనే యువకుడిని ఆయన కేవలం ఒక విద్యార్థిగా చూడలేదు; సమాజాన్ని ప్రభావితం చేసే నాయకుడిగా తీర్చిదిద్దే దిశగా మార్గనిర్దేశం చేశారు. కేసీఆర్ గారి భాషా పటిమ,చారిత్రక అవగాహన ,రాజకీయ వ్యూహాల్లో కనిపించే లోతు వెనుక రమణయ్య బోధనలు, ప్రేరణలు కీలక పాత్ర పోషించాయని అనేక సందర్భాల్లో స్పష్టమైంది.ఒక గురువు తన శిష్యునిలో నాటిన ఆలోచనల విత్తనాలు ఎలా మహావృక్షాలుగా ఎదుగుతాయో రమణయ్య-కేసీఆర్ సంబంధం స్పష్టంగా తెలియ జేస్తుంది. రమణయ్య పరిశోధనా ప్రస్థానం తెలంగాణ చరిత్రకు ఒక కొత్త దిశను ఇచ్చింది. ముఖ్యంగా కరీంనగర్ జిల్లా దేవాలయాల చరిత్ర,శాసనాలు, శిల్పకళ పై ఆయన చేసిన కృషి అపూర్వమైనది. ప్రాచీన ఆలయాలను కేవలం ఆధ్యాత్మిక కేంద్రములుగా కాకుండా,సమాజ నిర్మాణానికి అద్దంగా ఆయన విశ్లేషించారు.ప్రతి శిలాశాసనం వెనుక ఉన్న కథను వెలికితీసి,దానిని సామాజిక ,రాజకీయ పరిణామాలతో అనుసంధా నించడం ఆయన ప్రత్యేకత.శాసనాల్లో కనిపించే రాజవంశాల పరిపాలన, ఆర్థిక వ్యవస్థ, భూవ్యవస్థ, సామాజిక స్థితిగతులను ఆయన శాస్త్రీయంగా వివరించారు.ఈ క్రమంలో ఆయన సమర్పించిన సిద్ధాంత గ్రంథాలు తెలంగాణచరిత్రలోని అనేక అపోహలను తొలగించి,కొత్త వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చాయి.ఆయన పరిశోధనలలో కనిపించే ముఖ్య లక్షణం ఆయన క్షుణ్ణ పరిశీలన. మారుమూల గ్రామాల్లో తిరుగుతూ, నిర్లక్ష్యానికి గురవుతున్న శాసనాలను సేకరించడం, వాటిని పఠించడం,అర్థం చేసుకోవడం, ఆపై వాటి ఆధారంగా చారిత్రక నిర్ధారణలు చేయడం అనేది సాధారణ విషయం కాదు. శాస్త్రీయ దృక్పథం,సహనం, పరిశోధన పట్ల అపారమైన నిబద్ధత ఉంటేనే సాధ్యమయ్యే ఈ కృషి రమణయ్యను ప్రత్యేక స్థానంలో నిలబెట్టింది.ఆయన సేకరించిన ఆధారా లు నేటికీ అనేకమంది పరిశోధకులకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. తెలంగాణ ఉద్యమంలో రమణయ్య పాత్ర విశేషమైనది. ఉద్యమం కేవలం భావోద్వేగాలపై ఆధారపడకుండా, చారిత్రక వాస్తవాలపై నిలబడాలని ఆయన బలంగా నమ్మారు.తెలంగాణ కు జరిగిన అన్యాయాన్ని ఆయన చరిత్ర ఆధారాలతో వివరించడం ద్వారా ఉద్యమానికి ఒక మేధోపరమైన బలం అందించారు. ఒక ప్రాంతం తన చరిత్రను తెలుసుకున్నప్పుడే తన హక్కుల కోసం పోరాడగలదని ఆయన విశ్వాసం.అందుకే ఆయన రచనలు, ఉపన్యాసాలు తెలంగాణ ప్రజల్లో చైతన్యాన్ని రగిలించాయి.ఉద్యమానికి సిద్ధాంతపరమైన స్పష్టతను ఇవ్వడంలో ఆయన చేసిన కృషి అపారమైనది. శాతవాహనుల కాలం నుండి కాకతీయుల వైభవం వరకు తెలంగాణ చరిత్రను సమగ్రంగా అధ్యయనం చేసిన ఆయన,ఈ ప్రాంతం యొక్క ప్రాచీనతను,వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేశారు.కాకతీయుల కాలంలో అభివృద్ధి చెందిన శిల్పకళ, నీటిపారుదల వ్యవస్థలు, సామాజిక నిర్మాణాలను ఆయన విశ్లేషణలో స్పష్టంగా వివరించారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రాంతం చారిత్రకంగా వెనుకబడినదని ఉన్న అపోహలను ఆయన ఖండించారు.ఆయన పరిశోధనలు తెలంగాణ స్వాభిమానాన్ని బలపరిచే దిశగా సాగాయి.జగిత్యాలలో నివసిస్తూ కూడా ఆయన తన పరిశోధనా కృషిని కొనసాగించడం విశేషం. అనేకమంది విద్యార్థులు, పరిశోధకులు ఆయనను సంప్రదించి తమ సందేహాలను నివృత్తి చేసుకునేవారు.ఆయన ఇంటి వాతావరణం ఒక చిన్న పరిశోధనా కేంద్రంలా ఉండేది.పుస్తకాల మధ్య జీవిస్తూ,చరిత్రతో మమేకమై జీవించిన ఆయన జీవన విధానం ఒక ఆదర్శం. 85 ఏళ్ల వయస్సులో కూడా ఆయన మేధస్సు చురుగ్గా ఉండటం, సమాజం పై ఆలోచించడం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనం.రాజకీయంగా ఆయన ఎప్పుడూ పదవుల కోసం ప్రయత్నించ లేదు.తన ఆలోచనల ద్వారా, రచనల ద్వారా సమాజాన్ని ప్రభావితం చేయడానికే ప్రాధాన్యం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా ఆయన ప్రభుత్వానికి చారిత్రక వారసత్వ పరిరక్షణపై సూచనలు అందించారు. దేవాలయాల సంరక్షణ, శాసనాల పరిరక్షణ, చారిత్రక కట్టడాల



అభివృద్ధిపై ఆయన సూచనలు ఎంతో ప్రాముఖ్యత కలిగినవి. చరిత్రను కేవలం గతానికి పరిమితం చేయకుండా, భవిష్యత్తు నిర్మాణానికి ఉపయోగించు కోవాలని ఆయన సూచించారు. రమణయ్య గారి రచనలు ఒక మేధో సంపద. ఆయన శైలి స్పష్టత, ఆధార పూర్వకత,విశ్లేషణాత్మకత కలగలిపినది గా ఉంటుంది.చరిత్రను కథనంగా, విశ్లేషణగా,సామాజిక పాఠంగా ఆయన అందించారు.ఆయన రచనలు చదివిన ప్రతి ఒక్కరికి చరిత్రపై ఒక కొత్త అవగాహన ఏర్పడుతుంది. తెలంగాణ భాష, సంస్కృతి, సంప్రదాయాలపై ఆయన చూపిన గౌరవం ఆయన వ్యక్తిత్వానికి ప్రతిబింబం.డాక్టర్ రమణయ్య మరణం ఒక వ్యక్తి కోల్పోవడం మాత్రమే కాదు; అది ఒక ఆలోచనా ప్రవాహానికి విరామం. కానీ ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు, పరిశోధనలు చిరస్థాయిగా నిలుస్తాయి. ఆయన వెలిగించిన జ్ఞానజ్యోతి ఎన్నో తరాలకు మార్గదర్శకంగా ఉంటుంది. తెలంగాణ చరిత్రను అధ్యయనం చేసే ప్రతి ఒక్కరూ ఆయన కృషిని గుర్తు చేసుకుంటారు.ఇలాంటి మహనీయునికి నివాళి అర్పించడానికి ఆయన చూపిన మార్గంలో నడవడం,ఆయన ఆశయాల ను ముందుకు తీసుకెళ్లడం మాత్రమే నిజమైనమార్గం.చరిత్రను సంరక్షించడం, పరిశోధనను ప్రోత్సహించడం, సమాజం లో చైతన్యాన్ని పెంపొందించడం--- ఇవే ఆయన మనకు ఇచ్చిన సందేశాలు. తెలంగాణ గడ్డపై పుట్టిన ఈ మహా మేధావి పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ,ఆయన సేవలను స్మరించుకోవడం ప్రతి తెలుగువాడి బాధ్యత.

# జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరతలేదు

**-ప్రజల అవసరాలకు అనుగుణంగా నిలువలు ఉన్నాయి**

**-కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 27 :** జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా జిల్లాలో సిలిండర్ల నిల్వలు ఉన్నాయని తెలిపారు. ఈ విషయంలో ఎలాంటి అపోహలు పడవద్దని,వదంతులు నమ్మవద్దని సూచించారు. గృహ వినియోగదారులు తొందరపడి గ్యాస్ బుక్ చేసుకోవద్దని తెలిపారు.తమ అవసరాలకు అనుగుణంగా గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు.గ్యాస్ సిలిండర్ పక్కదారి పట్టినా..బ్లాక్ దందా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎల్‌పీజీ గ్యాస్ సరఫరా విషయమై జిల్లాలో కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్‌కు సంబంధించిన సమస్యలు ఎదురైతే వినియోగదారులు 80084 29738 ఫోన్ నంబర్‌కు సంప్రదించి తమ ఫిర్యాదులను తెలియ జేయవచ్చని పేర్కొన్నారు.ఎల్‌పీజీ గ్యాస్ సరఫరా, పంపిణీకి సంబంధించిన సమస్యలను పర్యవేక్షించడంతోపాటు వినియోగదారు ల ఫిర్యాదులను స్వీకరించి, పరిష్కరించే చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కంట్రోల్ రూమ్‌లో నమోదు అయ్యే ఫిర్యాదులను సంబంధిత అధికారులు, ఎల్‌పీజీ గ్యాస్ ఏజెన్సీలకు తెలియజేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.

## శ్రీరామ నవమి సందర్భంగా ముస్లిం సోదరుల సేవా కార్యక్రమం

**-ఫ్రూట్స్, కూల్‌డ్రింక్స్ పంపిణీ**



**చురకలు ప్రతినిధి,కోరుట్ల, మార్చి 27 :** కోరుట్ల పట్టణంలో మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే కార్యక్రమం శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించబడింది. నూర్ అండ్ సన్స్ మ్యాంగో సప్లయర్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు హిందూ భక్తులకు ఫ్రూట్స్ మరియు కూల్‌డ్రింక్స్ పంపిణీ చేశారు. నూర్ అండ్ సన్స్ యజమాని మొహమ్మద్ అబూ వికాస్ ఇలాహీ, అహ్మద్ ఇలాహీ, బాబ్రీ చౌక్ యూత్ జనరల్ సెక్రటరీ మొహమ్మద్ ఖిజార్ (మున్ఫియత్) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.శ్రీరామనవమి సందర్భంగా మందిరాలకు పూజలకు వచ్చిన హిందూ సోదరులు, సోదరీమణులకు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని చల్లటి పానీయాలు,ఫ్రూట్స్ అందజేశారు.ఈ సందర్భంగా నిర్వాహకు లు మాట్లాడుతూ మానవులందరూ ఒక్కటేనని ఆచారాలు సంప్రదాయాలు మాత్రమే వేరువేరుగా ఉంటాయని అన్నారు. ప్రతి మతాన్ని గౌరవిస్తూ అందరూ కలిసిమెలిసి జీవించాలనే సందేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. హిందూ,ముస్లిం,సిక్,క్రైస్తవ అనే భేదాభిప్రాయాలు లేకుండా ముందుగా మనం భారతదేశ పౌరులమని,తరువాత తమతమ మతా చారాలు పాటించాలనే మంచి సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశారు.ఈ సేవా కార్యక్రమాన్ని పట్టణ ప్రజలు,అధికారులు,రాజకీయ నాయకులు ప్రశంసించారు.

## ఘనంగా పాశిగామ పాఠశాల వార్షికోత్సవం



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,మార్చి 27 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పాసిగాం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగానిర్వహించారు.విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు అలరించాయి. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు కష్టపడి పని చేస్తే అద్భుత మైన ఫలితాలు ఉంటాయని, దానికి పాశిగామ పాఠశాలే నిదర్శనమని ముఖ్య అతిథులుగా హాజరైన పలువురు పేర్కొన్నారు.విద్య ద్వారా దేనినైనా సాధించవచ్చని పేర్కొన్నారు.గురు శిష్యుల బంధం వెలకట్టలేనిదని ప్రధానోపాధ్యాయులు నీలం సంపత్ కుమార్ స్పష్టం చేశారు.ఎచ్ఎం సంపత్ బాధ్యతలు చేపట్టిన నుండి పాఠశాల రూపురేకలు మారి విద్యా ప్రమాణాలు పెరిగాయని గ్రామస్తులు కొనియాడారు.ఈ సందర్భంగా ప్రముఖులతోపాటు ఉపాధ్యాయ బృందాన్ని శాలువాలతో సన్మానించారు.పాఠశాల కోసం నిరంతరం శ్రమిస్తున్న వంట మనిషి రామక్క,ఆయా ప్రవళికలను ప్రత్యేకంగా సన్మానించి కృతజ్ఞత చాటుకున్నారు. ప్రభుత్వ పాఠశాలను ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా తీర్చిదిద్దుతూ విద్యార్థుల్లో క్రమశిక్షణ,నైతిక విలువలను పెంపొందించడంలో ప్రధానోపాధ్యా యుల కృషి అభినందనీయమని పలువురు ప్రశంసించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ శేఖర్,ఎంఈఓ ప్రభాకర్,ఎస్సై ఉదయ్ కుమార్, కాంగ్రెస్ మహేష్,ఉపసర్పంచ్ భూమయ్య,విద్యార్థులతల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సమృద్ధిగా వర్షాలు పడాలి,పంటలు పండాలి

**-ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలి**
**-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**
**శ్రీ సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, తలంబ్రాలు వేములవాడలో అందజేత**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 27 :** శ్రీ సీతారాముల ఆశీస్సులతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు పడాలి, పంటలు పండాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు.శ్రీరామనవమి సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వద్ద ఉన్న శివార్చన స్టేజి వద్ద శ్రీ సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, తలంబ్రాలు మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. శ్రీ సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు,తలంబ్రాలు సమర్పించామని తెలిపారు.శ్రీ సీతారాముల ఆశీస్సులతో రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలన్నారు.

**వైభవంగా శ్రీసీతారాముల కల్యాణం: ప్రభుత్వ విప్**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వద్ద ఉన్న శివార్చన స్టేజీ వద్ద శ్రీ సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆయన మాట్లాడుతూ.. వేములవాడలో శ్రీ సీతారాముల కల్యాణం సంప్రదాయంగా వస్తుందని వివరించారు. కల్యాణానికి 50వేల భక్తులు వస్తారనే అంచనా మేరకు అన్ని ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. పందిళ్లు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయించామని పేర్కొన్నారు. నూతన వేదిక వద్ద శ్రీ శివ, శ్రీ సీతారాముల కల్యాణం వేడుకలు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలు అవుతున్నాయని వివరించారు. శ్రీ సీతారాముల ఆశీస్సులు రాష్ట్ర ప్రభుత్వం, ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు.

# రమణీయం కమనీయం..సీతారాముల కళ్యాణం ...

**-వేలాదిగా తరలివచ్చిన భక్తులు**
**-కళ్యాణంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి**



**చురకలు విలేకరి,ధర్మపురి,మార్చి 27 :** ధర్మపురి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో శ్రీరామనవమి సందర్భంగా సీతా రాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు.స్వామివారి కల్యాణాన్ని కనులారా వీక్షించి భక్తులు తరించారు. ధర్మపురి మండలంలోని దొంతపూర్, జైన,రాజారం,నక్కలపేట్, రాయపట్నం, తిమ్మాపూర్,సీతారామంజనేయ ఆలయంలో,తిమ్మాపూర్ గండి హనుమాన్ ఆలయంలో,పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహ కాలనీలో గల సీతారామాంజనేయ ఆలయంలో, గోదావరి తీరాన గల శ్రీరామ ఆలయం లో స్వామివారి కల్యాణాలను అర్చకులు వైభవంగా నిర్వహించారు.వేదికలు జైశ్రీరామ్‌నామస్మరణతో మారుమ్రోగింది .స్వామివారి కళ్యాణము కన్నులారా వీక్షించి భక్తులు స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. మండలం లోని దంతాపూర్ జైన రాజారం తో పాటు పట్టణంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో జరిగిన కళ్యాణ వేడుకలు మంత్రి అడ్డలూరు లక్ష్మణ్ కుమార్ పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య లక్ష్మణ్, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**శ్రీరాముడు ఆదర్శ ప్రాయుడు... మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

శ్రీరాముని జీవితం ఆదర్శమని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. శ్రీరామనవమి సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ ధర్మపురి నియోజక వర్గంలోని గ్రామాల్లో నిర్వహించిన శ్రీసీతారాముల కల్యాణ వేడుకల్లో పాల్గొన్నారు.ధర్మపురి మండలం దొంతాపూర్ గ్రామంలో శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో నిర్వహించిన కళ్యాణ వేడుకల్లో మంత్రి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ధర్మపురి మండలం తీగల ధర్మారం శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణం వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ధర్మపురి పట్టణంలోని శ్రీలక్ష్మీ నరసింహా కాలనీ నిర్వహించిన సీతారామ కళ్యాణంలో మంత్రి అడ్లూరి పాల్గొన్నారు. ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కమనీయం రమణీయం శ్రీసీతారాముల కళ్యాణం

**-స్వామి వారి ఉత్సవ మూర్తుల ఉరేగింపు**
**-ఆలయకమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ**
**సీతారాముల వారికి -ఓడిబియ్యాన్ని సమర్పించిన మహిళలు**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మార్చి (27) :** కమనీయం రమణీయం గా శ్రీసీతారాములకల్యాణ మహోత్సవం జరిగింది.జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో శ్రీసితరామలక్ష్మణ బలంజ నేయస్వామి,ఎర్దండీ లోని రామలయం లో,వర్షకోండలో పంచముఖ అంజనేయ స్వామీ అలయంలో,ఇబ్రహింపట్నంలో కోదండ రామలయంలో,అమ్మక్కపెట్ గ్రామంలో రామస్వామి గుట్ట అలయం లోని గ్రామాలలో శ్రీరామనవమి సందర్భంగా ఆలయ కమిటీ,గ్రామ అభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహించారు.ఈ సందర్భంగా సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహాలను ఊరే గింపు నిర్వహించి ప్రత్యేక మండపంలో సీతారాముల వారి కళ్యాణం అలయ అర్చకులు వేదమంత్రోత్సరణ మధ్య నిర్వహించారు.కళ్యాణం అనంతరం మహిళలు ఓడిబియ్యాన్ని సమర్పించు కున్నారు.అయా గ్రామలలో భక్తులు స్వామికీ ప్రత్యేక మొక్కులు చెల్లించు కున్నారు.అలయకమిటీ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని భక్తులకు ఏర్పాటు చేశారు.స్వామివారిని అంజ నేయస్వామీ భక్తులు,అయా గ్రామస్తులు పల్లకి సేవ,శోభయాత్ర నిర్వహించార ు.ఈ కార్య క్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతి నిధులు,నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు,అభివృద్ధి కమిటీ సభ్యులు,ఆంజనేయ స్వామి దీక్ష భక్తులు,హిందు ఉత్సవ కమిటీ సభ్యులు ,మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కమనీయం రాములోరి కళ్యాణం



**-కొండగట్టులో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 27 :** జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న ఆలయంలో శ్రీరామనవమి శుక్రవారం వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.రాములోరి బంటు అంజన్న కొలువైన కొండగట్టులో కళ్యాణం కన్నులపండుగగా జరిగింది. వేదపండితులు,అర్చకులు,అధికారులు కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా కొండగట్టుకు హనుమాన్ దీక్ష పరులు, భక్తులు భారీగా తరలివచ్చి కళ్యాణ వేడుకలను తిలకించారు.ఈఓ అంజనా రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకుఅన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానాచారు లు కపిందర్,ఉప ప్రధాన అర్చకుడు చిరంజీవి,ఏఈఓ హరిహరనాథ్, సూపరిండేట్లు సునీల్,చందు, పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక పూజలు...**

శ్రీరామనవమి సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మధ్యాహ్నం సమయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అధికారులు ఘనంగా స్వాగతం పలికి దర్శనానంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ఎడారి చెమట చుక్కలకు విలువ ఇవ్వండి

**-రూ. 1000 కోట్లతో గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేయాలి**
**-ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షుడు బత్తిని రాజాగౌడ్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 27 :** ఎడారి చెమట చుక్కలకు విలువ ఇవ్వండని, రూ. 1000 కోట్లతో గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేయాలనిప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షుడు బత్తిని రాజాగౌడ్ అన్నారు. గల్ఫ్ లో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ప్రత్యేక బడ్జెట్ అవసరమని ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షుడు బత్తిని రాజాగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి నెలకు 150 కోట్లు, సంవత్సరానికి 18 వందల కోట్ల ఆదాయం గల్ఫ్‌కార్మికులు ఇస్తున్నారన్నారు.కానీ గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి,రాష్ట్ర బడ్జెట్‌లో ఒక వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించడానికి ప్రభుత్వ పెద్దలకు మనస్సు రావడం లేదా అని ప్రశ్నించారు. గల్ఫ్ నుంచి తెలంగాణకు భారీగా విదేశీ మారకం ద్వారా తెలంగాణ ప్రభుత్వానికి కోట్లాది రూపాయల ఆదాయం వస్తుందని, గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి బడ్జెట్‌లో కేటాయింపులు ఎందుకు ఇవ్వాలి..? అనేవారికి సూటి ప్రశ్న ప్రస్తుతం గల్ఫ్ దేశాలలో నివసిస్తున్న 15 లక్షల మంది తెలంగాణ వలస కార్మికులు ఒక్కొక్కరు రూ.20 వేల చొప్పున ప్రతినెలా 3 వేల కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని పంపిస్తున్నారన్నారు. ఈ విధంగా ఏడాదికి 36 వేల కోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలోకి వచ్చి చేరుతున్నాయన్నారు. ఈ డబ్బు వినియోగంలోకి వచ్చి, కనీసం 5 శాతం స్థానిక పన్నుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి నెలకు 150 కోట్లు, సంవత్సరానికి 18 వందల కోట్ల రూపాయల ఆదాయం సమాకూరు తుందని, గల్ఫ్ కార్మికులు తెలంగాణకు నెలకు రూ.3,000 కోట్లు ఏడాదికి రూ.36,000 కోట్లు విదేశీ మారకం పంపిస్తున్నారన్నారు. ఈ డబ్బు వినియోగంతో కనీసం 5శాతం పన్నుల రూపం లోరాష్ట్ర ప్రభుత్వానికి నెలకు రూ.150 కోట్లు సంవత్సరానికి రూ.1,800 కోట్ల ఆదాయం వస్తోందని, ఇంత భారీగా ఆదాయం ఇస్తున్న 15 లక్షల మంది గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్లో కనీసం రూ.1,000 కోట్లు కేటాయించాలంటే ప్రభుత్వ పెద్దలకు ఇంకా మనస్సు రావడం లేదని, ఇప్పటికైనా స్పందించి వెయ్యికోట్లతో ఎన్‌ఆర్‌ఐ పాలసీతో కూడిన గల్ఫ్ వెల్ఫేర్ బోర్డు తక్షణమే ఏర్పాటు చేసి గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా అందించాలని అని ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షుడు బత్తిని రాజాగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.